క్లుప్తంగా

బ్యాంకు ఖాతాలో పింఛను నగదు జమ

చిల్లకూరు : సామాజిక పింఛను మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు ఎంపీడీవో భానుమూర్తి తెలిపారు. మండలంలోని లబ్ధిదారులు మేనెల పింఛను కోసం సచివాలయాలకు రానవసరం లేదన్నారు. అనారోగ్యానికి గురైన, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దే అందజేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని ఆయా పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో దండోరా వేయిస్తామన్నారు.

బాల్య వివాహాలు నేరం

రాపూరు: బాల్య వివాహాలు నేరమని, మండలంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని బాల్య వివాహాల నిరోధక కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాల్యవివాహాల వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే వెంటనే కమిటీ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. ఐసీడీఎస్ సీడీపీవో సునందన, ఐసీపీవో సమత, సీజేడబ్ల్యూఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

గూడూరు రూరల్ : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గూడూరు అడిషనల్ జుడిషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి పి.లోకనాథం తెలిపారు. ఆయన సోమవారం గూడూరులోని కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మే 11వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను ఎన్నికల సందర్భంగా జూన్ 29వ తేదీకి మార్చినట్టు తెలిపారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు కోటేశ్వరరావు, న్యాయవాదులు ఉమాశంకర్, వెంకటసుబ్బయ్య, సంజీవయ్య, ఎంపీ క్రిష్ణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో అన్ని వర్గాలకూ న్యాయం



ప్రచారం చేస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకూ సమ న్యాయం చేస్తూ మేనిఫెస్టో రూపొందించారని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన సోమవారం గూడూరులోని 26వ వార్డులో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చి చెప్పింది చేస్తాం.. చేసేదే చెబుతాం అని సీఎం జగనన్న నిరూపించుకున్నారని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిలా అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసే నైజం కాదన్నారు. చేసిన మంచిని దృష్టిలో ఉంచుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తన తండ్రి మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చేవూరు విజయమోహన్‌రెడ్డి, నాశిన నాగులు, మాజీ కౌన్సిలర్లు చోళవరం గిరిబాబు, బొలిబోయిన రమేష్, తాళ్లూరు శ్రీనివాసులు, సుబ్రమణ్యం, వార్డు ఇన్‌చార్జ్‌లు నంది మండలం అశోక్ గజపతిరాజు, బాలక్రిష్ణంరాజు, మాధవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసయ్య, అన్నంమురళీ, రాఘవరెడ్డి, నారాయణరెడ్డి, ఆల్తాఫ్, అజీజ్‌ఖాన్, జహీర్, రఫీ, విజయ్ పాల్గొన్నారు.

పేదల పార్టీ వైఎస్సార్ సీపీ



దాచూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

కలువాయి: వైఎస్సార్ సీపీ పేదల పార్టీ అని జెడ్పీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం దాచూరులో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని, చేపట్టనున్న పనులను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ దుంపా రమాదేవి, మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, దుంపా హరిరెడ్డి, రమణారెడ్డి, నాగిరెడ్డి, ఎనమల భగవాన్ రెడ్డి, ఇండ్లూరు పెంచలరెడ్డి, బి.పెంచల నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సైదాపురంలోని పాఠశాల



సైదాపురం ఎంఎస్ కాలనీలోని పాఠశాల

చదువులమ్మ ఒడి

- విద్యా వ్యవస్థలో సమూల మార్పులు
- నాడు–నేడుతో మారిన పాఠశాలలు
- టాబ్‌లు, పుస్తకాలు, షూలు, బ్యాగుల పంపిణీ
- ప్రపంచంతో పోటీ పడుతున్న పేదింటి పిల్లలు

వెంకటగిరి నియోజకవర్గంలో మొత్తం పాఠశాలలు	421
నాడు -నేడు కింద బాగుపడినవి	278
ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం	రూ.108 కోట్లు

సైదాపురం: విద్య ఉన్నత శిఖరాలకు మార్గం. పిల్లలకు మనం ఇచ్చే తరగని ఆస్తి చదువు. పిల్లలు తమలాగా కష్టపడకూడదని ప్రతి తల్లీ, ప్రతి తండ్రీ భావించి సంపాధనలో ఎక్కువ భాగంగా వారి విద్యకు ఖర్చు పెట్టేవారు. ఇది గతంలో మాట. పిల్లల చదువు బాధ్యత తనదేనని ప్రస్తుత ప్రభుత్వం భావించింది. తల్లికి రూ.15 వేల ఆర్థిక సాయం అందించింది. పిల్లలకు విద్యా సంవత్సరానికి సరిపడా పుస్తకాలు, బ్యాగు, షూలు అందజేసింది. నాడు–నేడు కింద పాఠశాలల రూపు రేఖలు మార్చింది. కార్పొరేట్‌కు దీటుగా వసతులు కల్పించింది. దీంతో తల్లిదండ్రులు పిల్లల చదువులపై బెంగ లేకుండా సంతోషంగా చదివించుకుంటున్నారు.

ఎంతో మేలు చేశారు



నాకు ఇద్దరు పిల్లలు. కూతురు చెంచమ్మ 8, కొడుకు శివకుమార్ 5వ తరగతులు చదువుతున్నారు. నా భర్త కూలి పనులు చేసి తెచ్చే కూలీ మాకు జీవనాధారం. ఇద్దరు బిడ్డలను ఉన్నత చదువులు ఎలా చదివించాలని బెంగ ఉండేది. ఈ ప్రభుత్వం పుస్తకాలు, బ్యాగులు, షూస్ అన్నీ ఉచితంగా ఇచ్చింది. బ్యాంకులో వేసే రూ.15 వేలను దాచి పెట్టుకుంటున్నాం . దాన్ని పెద్ద చదువులకు వాడుకుంటాం.

– జీ.రాజమ్మ, ఎంఎస్ కాలనీ, సైదాపురం

నాకొడుకు ఇంగ్లీషు చదువుకుంటున్నాడు



మేము రజకులం. మాకు ఇద్దరు పిల్లలు. వాళ్లను ప్రైవేట్ స్కూలుకు పంపించే స్తోమత లేదు. అందుకే నా కొడుకు నరేష్‌ను సైదాపురంలోని ఉన్నత పాఠశాలలో చేర్పించాం. ప్రభుత్వం ఏటా రూ.15 వేలు ఇస్తోంది. ఆ డబ్బులు పిల్లల చదువులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. పాఠశాలలో యూనిఫాంతో పాటు పుస్తకాలు ఉచితంగా ఇస్తున్నారు. నా కొడుకు ఇప్పుడు ఇంగ్లీషు బాగా చదువుతున్నాడు.

– భీమవరం గురవమ్మ, సైదాపురం

పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి



బ్రాహ్మణపల్లి ఎస్సీకాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నాడు– నేడు కింద అన్ని సౌకర్యాలు సమకూరాయి. ఆవరణలో పచ్చదనం బాగుంది. పిల్లలు కూడా స్కూలుకు ఉత్సాహంగా వెళుతున్నారు. పిల్లలకు పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. నాణ్యమైన భోజనం పెడుతోంది. మా పిల్లలు చాలా సంతోషంగా చదువుకుంటున్నారు.

– కొండా సురేఖ, స్కూల్ కమిటీ చైర్మన్, బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ

నాడు–నేడు కింద స్కూళ్లు బాగుపడ్డాయి



గతంలో ప్రభుత్వ స్కూళ్లు అధ్వానంగా ఉండేవి. దీంతో మా పిల్లలను ప్రయివేట్ స్కూలుకు పంపేవాళ్లం. ఈ ప్రభుత్వం నాడు–నేడు కింద మా ఊరిలోని బడిని బాగా తీర్చిదిద్దింది. పిల్లలు చక్కగా చదువుకునేందుకు సౌకర్యాలు కల్పించారు. అందుకే నా కుమారుడు నిషాంత్‌ను సర్కారు బడిలో చేర్పించా. బడిలో ఏం జరుగుతుందో.. పాఠాలు ఎలా చెబుతున్నారో తెలుసుకునేలా బాధ్యత అప్పగించారు.

– కలపాటి మాధవ్, సైదాపురం

నా బిడ్డకు ప్రభుత్వమే అన్నీ ఇస్తోంది



మేము రోజు వారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. నా కొడుకు కోటిని సైదాపురంలోని ఉన్నత పాఠశాలలో చేర్పించాను. గతంలోకంటే ఇప్పుడు స్కూలు ఎంతో బాగుంది. అన్ని వసతులు ఉన్నాయి. నా బిడ్డ చదువుకు కావాల్సినవన్నీ ప్రభుత్వమే ఇస్తోంది. అలాగే ఏడాదికి రూ.15 వేలు ఖాతాలో జమచేస్తోంది. ఇంక ఏమి కావాలి. మాలా బిడ్డలు కష్టపడకుండా బాగా చదువుకునేలా ప్రభుత్వం అన్నీ చేస్తోంది.

– కుంచం చిన్నక్క, సైదాపురం

ప్రజాభిమానంతోనే సీఎం సభ విజయవంతం

- ఎండను సైతం లెక్కచేయని ప్రజలు
- ప్రతి ఒక్కరికీ మేలుచేసేలా వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టో
- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి, గురుమూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తి

వెంకటగిరి రూరల్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగమోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరిలో నిర్వహించిన సభ ప్రజల అభిమానంతోనే విజయవంతమైందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమ వారం తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం జగనన్న అమలుచేసిన సంక్షేమ పథకాలకు ప్రజలకు ఫిదా అవుతున్నట్లు తెలిపారు. తాను 25న నిర్వహించిన నామినేషన్ కార్యక్రమం, 28న త్రిభువని సెంటర్‌లో జరిగిన సీఎం సభ విజయవంతమే ఇందుకు నిదర్శనమన్నారు. 43 డిగ్రీల ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అభిమానాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.

జగన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

2019–2024లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వెల్లడించారు. మళ్లీ అదే స్ఫూర్తితో నూతన మ్యానిఫెస్టోను తీర్చిదిద్దారని, తద్వారా ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందన్నారు. అమ్మ ఒడి, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ చేయూత, కాపునేస్తం పథకాలను కొనసాగించడంతోటు నిధులు పెంచినట్లు తెలిపారు. 14 ఏళ్ల సీఎంగా పనిచేసిన చంద్రబాబుకు ఈ పథకాలు ఎందుకు గుర్తుకు రాలేదో చెప్పాలని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను నిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు. జగనన్న రైతు భరోసా కింద నిధులు పెంచి రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేసి యువతీ యవకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తక్కువ వేతనం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు సైతం సంక్షేమ పథకాలు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు.

వైద్యరంగంలో ఏపీ రోల్ మోడల్

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిని పెంచారని గుర్తు చేశారు. ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా 250 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలల రూపురేఖలు మార్చారన్నారు. ఇప్పటికే 5 మెడికల్ కళాశాలలు ఉండగా, 12 మెడికల్ కళాశాలలను నిర్మిస్తున్నట్లు వివరించారు.

నమ్మకానికి ప్రతిరూపం జగనన్న



ప్రజలతో మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

వాకాడు : నమ్మకానికి ప్రతి రూపం జగనన్న అని, ఆయన గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోను వంద శాతం అమలుచేశారని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన సోమవారం కొండాపురం, కాశీపురం, నెల్లిపూడి, కల్లూరు, ముట్టెంబాక, తూపిలి, కొండూరు పంచాయతీల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్న తపనతో ముఖ్యమంత్రి జగనన్న పరిపాలన సాగిస్తున్నట్టు తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్టు గుర్తు చేశారు. ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీకి దక్కుతుందని వివరించారు. నిత్యం అబద్ధాలతో ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమన్నారు. ఎన్నికల సమయంలో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ నేతలు అలవికాని హామీలతో ముందుకు వస్తున్నారని ఆరోపించారు. వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని సూచించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, కొడవలూరు దామోదర్‌రెడ్డి, రౌతు రామకృష్ణ, సుధాకర్‌నాయుడు, డి.అజిత్‌రెడ్డి, ఎస్.అనీల్‌కుమార్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, డి.మధురెడ్డి, డి.భాస్కర్‌రెడ్డి, పి.కోటిరెడ్డి, వి.రవిశేఖర్‌రెడ్డి, పి.రాజశేఖర్‌రెడ్డి, వి.జనార్ధన్‌రెడ్డి, తూపిలి మధురెడ్డి, బి.వెంకటరత్నం, జి.సుధాకర్‌రెడ్డి, డి.భార్గవ్‌రామ, శీనయ్య, పరంధామరెడ్డి, వాకాటి రవి, కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులతో నేదురుమల్లి ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం): వెంకటగిరి పట్టణంలోని 18వ వార్డు బజారువీధిలో సోమవారం వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి ఆత్మీయ సమావేశమయ్యా రు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న అన్ని వర్గాల ప్రజల కూ సంక్షేమాన్ని అందించారని గుర్తు చేశారు. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని కోరారు.

నేదురుమల్లిని కలిసిన వంకి పెంచలయ్య



నేదురుమల్లితో వంకి పెంచలయ్య.

వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని సోమవారం ఆదిశంకర విద్యాసంస్థల అధినేత వంకి పెంచలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా వెంకటగిరికి చెందిన ఆర్‌ఎంపీలు నేదురుమల్లిని కలిశారు. రాజకీయ అంశాలపై చర్చించారు.

గూడూరు అసెంబ్లీ బరిలో 14 మంది



నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్న అబ్జర్వర్, ఆర్వో

గూడూరు రూరల్ : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమవారం ఉప సంహరణ చేపట్టారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఒక స్వతంత్ర అభ్యర్థి బరిలో నుంచి తప్పుకున్నారు. దీంతో చివరకు ఎన్నికల బరిలో 14 మంది నిలిచారు. ప్రధాన పార్టీలకు చెందిన వారు ఎనిమిది ఉండగా, మిగిలిన వారు స్వతంత్రులు. నామినేషన్‌ల ఉప సంహరణ పూర్తి కావడంతో సోమవారం జనరల్ అబ్జర్వర్ కే జ్యోతి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్‌లు, ఉప సంహరణ పత్రాలను పరిశీలించారు.

వెంకటగిరి బరిలో పది మంది

వెంకటగిరి (సైదాపురం) : వెంకటగిరి నియోజకవర్గం ఎన్నికల బరిలో పది మంది నిలిచారు. 31 నామినేషన్ దాఖలు చేయగా పరిశీలనలో కొన్ని నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మరికొంతమంది ఉప సంహరించుకున్నారు. ఈ నేపథ్యంలో చివకు ఎన్నికల బరిలో పదిమంది ఉన్నట్టు ఆర్వో ధ్యానచంద్ర తెలిపారు. వైఎస్సార్ సీపీ తరపున నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నుంచి కురుగొండ్ల రామకృష్ణ, బీఎస్పీ నుంచి పేరాల జయచంద్ర, కాంగ్రెస్ పంటా శ్రీనివాసులురెడ్డి, నీతినిజాయితీ ఎస్ నాగరాజు, జై భారత్ నేషనల్ పార్టీ ముప్పాళ్ల శ్రీరామరాజు, బీసీవై నుంచి సీహెచ్ శివకృష్ణ, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేడ్కరిస్టు షేక్ షఫీ, ఇండిపెండెంట్లుగా ఆర్ముగన్, సిహెచ్ వెంకటాచలపతి ఉన్నట్టు పేర్కొన్నారు.

నేడు మండల సమావేశం

సైదాపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సుధాకర్ తెలిపారు. మండలంలో తాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

రేపు నేదురుమల్లి ప్రచారం

రాపూరు: వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బుధవారం సీనియర్ నాయకుడు పాపకన్ను మధుసూదన్‌రెడ్డితో కలిసి రాపూరు మండలంలో ప్రచారం చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కంబాలపల్లి, 4 గంటలకు ఆదురుపల్లి, 5 గంటలకు శానాయిపాళెం, 6 గంటలకు సంక్రాంతిపల్లి, 7 గంటలకు వేపినాపిలో రోడ్ షో ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

రాపూరు: మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పంచాయతీల్లో అదనంగా ఒక మోటారును సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా మోటారు చెడిపోతే వెంటనే మరో మోటరును బిగించి ప్రజలకు నీరు అందించాలని సూచించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులు, వికలాంగుల పింఛనును వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని, లబ్ధిదారులు గమనించాలన్నారు. బ్యాంకుకు వెళ్లలేని వారికి సచివాలయం సిబ్బంది ఇంటికి వచ్చి అందజేస్తారని వివరించారు. ఎంపీపీ ప్రసన్న, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రసన్న, వైస్ ఎంపీపీలు పెంచలరెడ్డి, వెంకటస్వామి, తహసీల్దార్ వెంకటరత్నం, ఎంపీటీసీ గౌరి, సింధూజ, శివరామమ్మ, బుజ్జిరెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ఆరా




పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్

సైదాపురం: సార్వత్రిక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ట్రైనీ కలెక్టర్ పావని ఆదేశించారు. ఆమె సోమవారం సైదాపురంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కొన్ని కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ సౌకర్యంతోపాటు దివ్యాంగుల కోసం ర్యాంపులను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పీవో, బీఎల్వోలతో సమీక్షించారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం





పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఉభయకర్తలు, శివపార్వతుల కల్యాణం చేస్తున్న అర్చకులు

దక్కిలి: మండలంలోని దేవునివెల్లంపల్లిలో ఉన్న స్తంభాలగిరీశ్వరయ్య స్వామి ఆలయంలో సోమవారం తిరుణాళ్ల ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది. రాత్రి వేలాది మంది భక్తులు సమక్షంలో శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ప్రతి ఏటా ఇక్కడ తిరుణాళ్ల సందర్భంగా స్వామి వారి కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. కల్యాణ ఉభయకర్తలుగా కమ్మపల్లికి చెందిన ఆలయ మాజీ చైర్మన్ నర్రావుల ప్రకాశం నాయుడు, మల్లీశ్వరి దంపతులు, మన్నవరానికి చెందిన రాంబాబు నాయుడు, చెంచులక్ష్మీ దంపతులు వ్యవహరించారు. వారు స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ఈవో ఏవీ శ్రీనివాసులురెడ్డి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

క్లుప్తంగా

ఎన్నికల పరిశీలకులుగా జ్యోతి

సూళ్లూరుపేట : తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని సర్వేపల్లి, గూడూరు, సూళ్లూరు పేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల సాధారణ పరిశీలకులుగా కే జ్యోతి (ఐఏఎస్ అధికారి) నియమితులైనట్లు ఎన్నికల కమిషన్ నుంచి ఉత్తర్వులు అందాయి. చిల్లకూరు మండలం బూదనం వద్ద చెన్నై–కోల్‌కత్తా జాతీయ రహదారికి పక్కనే ఉన్న ఏ-5 హోటల్లో ఆమె అందుబాటులో ఉంటారు. ప్రతిరోజు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు నేరుగా కలిసి ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు ఏమైనా వుంటే సంప్రదించవచ్చని ఒక ప్రకటనలో డీపీ ఆర్‌ఓ కార్యాలయం తెలియజేసింది.

బ్రిడ్జి రోడ్డుపై గొయ్యి



దొరవారిసత్రం: మినమనముగి గ్రామ సమీపంలో రైలు పట్టాలు దాటే ప్రాంతంలో రైలుగేట్‌ను తొలగించి రాకపోకలు సాగించే విధంగా బాక్స్‌టైప్ బ్రిడ్జిని నిర్మించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పట్టుమని ఐదేళ్లు కూడా గడవక ముందే కాంక్రీట్ అంతా లేచిపోయి పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు అయితే రాత్రి సమయంలో గోతుల విషయం తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ బ్రిడ్జీపై మినమనముడి, చందనముగి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. సంబంధిత రైల్వే అధికారులు స్పందించి బ్రిడ్జి మార్గంలో మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో కేంద్రబలగాల కవాతు



మైలాంగంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

దొరవారిసత్రం: సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాలైన నేలపట్టు, మైలాంగం, శింగనాలత్తూరు, శ్రీధనమల్లి, మావిళ్లపాడు, పోలిరెడ్డిపాళెం గ్రామాల్లో సోమవారం ప్రత్యేక కేంద్ర బలగాలతో పోలీస్‌కవాతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట సీఐ జగన్‌మోహన్‌రావు, ఎస్‌ఐ తిరుమలరావు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి



పనులను పరిశీలిస్తున్న అధికారులు

పెళ్లకూరు: ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న పనుల సమయంలో వేసవి తాపానికి గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీడీ రవికుమార్‌నాయుడు అన్నారు. మండలంలోని నెలబల్లి, రావులపాడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ పట్టలు, తాగునీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. నెలబల్లి గ్రామంలో రూ7.9 లక్షలతో మైనర్ ఇరిగేషన్ చెరువు పనులు, రావులపాడు గ్రామంలో రూ7.6లక్షల పనులను నిబంధనల ప్రకారం పూర్తి చేయించాలన్నారు. వేసవితాపం అధికంగా ఉండడం వల్ల ఉదయం 6 నుంచి 9గంటల లోపు పనులు ముగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఈ భాస్కర్‌రావు, ఎఫ్ఏ తిరుపాలు, ఉపాధి కూలీలు ఉన్నారు.

కండలేరులో 7.302 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 7.302 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జగనన్న వచ్చాకే.. పథకాలు తలుపుతట్టాయి

- ఫ్యాను గుర్తుకు ఓటేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- డీవీ సత్రంలో విస్తృతంగా ప్రచారం



నాయుడుపేట: ప్రచారం చేస్తున్న కిలివేటి దివిజ, దీపిక నాయకులు



కల్లూరుకండ్రిగలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నాయకులు

దొరవారిసత్రం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల తలుపుతట్టాయని స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆయన సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించి ఫ్యాను గుర్తుకు ఓటేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలోసింగనాలత్తూరు, కట్టువాపల్లి, మేలనాలత్తూరు, చవటకండ్రిగ, కల్లూరు, కల్లూరుకండ్రిగ, శ్రీధనమల్లి, మానేరి, మీజూరు, కారికాడు, వేలికాడు, తొగరాముడి, చందనముడి, మినమనముడి, తల్లంపాడు, టపాయిండ్లు, మొదుగుళపాళెం, లింగంపాడు, బుదరముడుగ, వేటగిరిపాళెం గ్రామాల్లో ప్రచారం సాగించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలన వచ్చిన తరువాతనే నేరుగా పేదలకు సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. రైతులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వెన్నుదున్నుగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రజలకు ప్రతి సేవ సులభతరంగా అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చార ని చెప్పారు. రోగులకు కార్పొరేట్ వైద్యసేవలు, విద్యార్థులకు మంచి చదువులు అందించిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అవ్వాతాతలకు నెలకు రూ.3వేలు పింఛన్ ఇచ్చేది ఇక్కడ మాత్రమే అని స్పష్టం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ ప్రచారంలో మండల నాయకులు రమణారెడ్డి, మునస్వామినాయుడు, బాబునాయుడు, రాజగోపాల్, పురుషోత్తం, ప్రసాద్‌నాయుడు, బాబురెడ్డి, బాలరాజు, శేఖర్, తిరుపాల్, యుగంధర్, వీరస్వామినాయుడు, మణి, రాధకృష్ణనాయుడు, ప్రసాద్‌నాయుడు, గోవర్దన్, గోపాల్, తపలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మంచి చేసే వారిని గెలిపించుకుందాం

ఓజిలి: పేదల సంక్షేమానికి కృషి చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని మండల కార్యదర్శి యల్లంరాజు రాంప్రసాద్‌రాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ముంతల ఆదిరామయ్య అన్నారు. మండలంలోని భువనగిరిపాళెం పంచాయితీ పరిధిలోని పోలిపాడు గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు యల్లంరాజు వెంకటరమణరాజు, శ్రీనివాసులు యాదవ్, సచివాలయ కన్వీనర్ పర్వతాల మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు బాసటగా నిలుస్తాం

నాయుడుపేటటౌన్ : మేమంతా సీఎం జగనన్నకు బాసటగా నిలుస్తామని ప్రజలు నిర్భయంగా చెబుతున్నారని సంజీవయ్య కుమార్తె డాక్టర్ కిలివేటి దివిజ, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక పేర్కొన్నారు. పట్టణంలోని 7వవార్డు పరిధిలోని సప్తగిరి కట్ట తదితర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు గంధవళ్లి సిద్దయ్య, కే నారాయణ రెడ్డి, కామిరెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులతో కలసి సప్తగిరికట్ట పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు అందించి ముమ్మరంగా ప్రచారం చేశారు. పలు కూడళ్ల వద్ద దివిజతోపాటు చైర్ పర్సన్ దీపికకు శాలువలు స్వాగతం పలికారు. సప్తగిరి కట్ట మీద ఉన్న పెదపాళెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, నాగిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, అన్నమేటి చంద్రారెడ్డి, పేర్నాటి రాహుల్, రాయపు శేఖర్, పేట చంద్రా రెడ్డి, కౌన్సిలర్లు కావేరిపాకం ఆశోక్, షేక్ షబ్బీర్, రాయపు సరితా, ఆ పార్టీ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పోలింగ్‌బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.



కల్లూరులో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న స్థానికులు, ఆ పార్టీ నాయకులు

ముమ్మరంగా ప్రచారం

మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టురు కిషోర్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ప్రచారం చేశారు. పుదూరు పంచాయతీ పరిధిలో అక్కడి సర్పంచ్ మల్లాపు సుమతి, ఎంపీటీసీ కంచి నరసమ్మ, నాయకులు గోనుపల్లి గురుమూర్తి, సీహెచ్ వెంకటేశ్వర్లు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇందులో నాయకులు అల్లేకూల మహేష్, గోనుపల్లి హరిష్, ఈగ మణి పాల్గొన్నారు.

ఓటర్లందరూ సంజీవయ్యను ఆశీర్వదించండి

పెళ్లకూరు: నియోజకవర్గంలోని ఓటర్లందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల పరిషత్ అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లాతో కలిసి నెలబల్లి, పునబాక గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కర పత్రాలు అందించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్ సీపీ పాలనలో మంచి జరిగి ఉంటేనే మరోమారు ఆశీర్వదించాలంటూ సాక్షాత్తు సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు ధైర్యంగా పిలుపునిస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ టీడీపీ నాయకులు మాత్రం అబద్ధాలు చెబుతూ, ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను మోసం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాలయ్య, కృష్ణయ్య, కుమారస్వామి, గురవయ్య, వెంకటేశ్వర్లు, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






నెలబల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, పోలిపాడులో ప్రచారం చేస్తున్న మండల కార్యదర్శి రాంప్రసాద్‌రాజు , పుదూరు పంచాయతీలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎన్నికలకు కట్టుదిట్టమైన నిఘా

సూళ్లూరుపేట రూరల్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈసీ నియమావళిని అన్ని మండలాల్లో కట్టుదిట్టంగా అమలు చేసింది. ఎన్నికల యంత్రాంగా ప్రత్యేక చర్యలు చేపట్టింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 12 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు తడ మండలంలోని తడ–శ్రీకాళహస్తి రోడ్డు, పెళ్లకూరు మండలంలోని చెంబేడు, చెంబేడు క్రాస్ వద్ద మూడు ఎఫ్ఎస్‌టీ బృందాలను నియమించారు. ప్రతి ఎఫ్ఎస్‌టీకి సీసీ కెమెరాలు అమర్చి వాహనాలను కేటాయించారు. దీంతో పాటు సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, పెళ్లకూరు, ఓజిలి, నాయుడుపేట ఆరు మండలాలకు ఎంపీడీఓలను ఇద్దరు మున్సిపాలిటీ కమిషనర్లను మోడల్ కోడ్ ఆఫ్ కంట్రోల్‌గా నియమించింది. వాహన కదలికలు గుర్తించేందుకు జీపీఎస్ అమర్చారు. ఈ జీపీఎస్ విధానాన్ని సీసీ కెమెరాల ద్వారా నేరుగా కలెక్టర్‌లోని జిల్లా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. ఎఫ్ఎస్‌టీ బృందాలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తుంటారు. ఎక్కడైనా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినా, గొడవలు జరిగినా, నగదు మద్యం అక్రమ రవాణా జరుగుతున్నా ఎఫ్‌ఎస్‌టీ వాహనానికి అమర్చిన కెమెరాలో వాయిస్‌తో సహా రికార్డవుతాయి. వాహనానికి జీపీఎస్ ఉండడం వల్ల వాహనం లొకేషన్ వెంటనే తెలుస్తుంది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై ఎన్నికల ఆర్వోకు తెలిజేస్తారు. వెంటనే ఆర్వో రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఆర్వో చంద్రముని అన్ని విషయాలు పరిశీలిస్తున్నారు.



సీసీ కెమెరాలు అమర్చిన ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ (ఎఫ్ఎస్‌టీ వాహనం)

ఇంటివద్దకే పింఛన్ అందిస్తాం

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పురపాలకసంఘం పరిధిలోని పింఛనుదారులకు మేనెలకు సంబంధించి ఇంటివద్దకే అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ సి.గంగాప్రసాద్ తెలిపారు. మేనెల 1న పింఛన్ పంపిణీ చేయడానికి ప్రభుత్వం కొన్ని సూచనలు చేశారని, ఆ సూచనలను పాటించి పంపిణీ చేపడతామని తెలిపారు. వృద్ధాప్యం వల్ల మంచానికే పరిమితమైన వృద్ధులకు, దివ్యాంగులకు, డయాలసిస్ చేసుకుంటున్న వారికి, తలసేమియా వ్యాధి వున్న పింఛనుదారులు మొత్తం 890 మందికి సచివాలయ సిబ్బంది ద్వారా మే 1న ఇంటివద్దకే వచ్చి పింఛన్ అందజేస్తామని తెలిపారు. మిగిలిన 2,763 మంది పింఛన్ దారులకు వారి ఆధార్‌కార్డు లింక్‌ను బట్టి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి పింఛనుదారులు ఎవరూ సచివాలయం వద్దకు రావద్దని ఆయన తెలిపారు. బ్యాంక్ ఖాతాలో జమకాకపోతే 2, 3 తేదీల్లో ఇంటివద్దకే వచ్చి పింఛన్ అందజేస్తామని తెలిపారు.

బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్ సొమ్ము

సూళ్లూరుపేట రూరల్ : ఎన్నికల నియమావళి వల్ల సామాజిక భద్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మే, జూన్ నెల పింఛన్ సొమ్మును వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా సొమ్ము జమ చేయనున్నట్లు ఎంపీడీఓ పి.చంద్రమౌళి సోమవారం తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఆరోగ్య సరిగా లేని లబ్ధిదారులు, నడవలేని స్థితిలో ఉన్న పింఛనుదారులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ చేస్తునట్లు తెలిపారు. పింఛన్‌దారులు ఎవరూ సచివాలయాల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని లబ్ధిదారులకు రావాల్సిన పింఛన్ సొమ్మును బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తునట్లు తెలిపారు.

సూళ్లూరుపేటలో 9 మంది పోటీ

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలో 9 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మరో ఐదుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. అయితే నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 31 నామినేషన్లు వేసిన విషయం తెలిసిందే. నామినేషన్ల పరిశీలనలో కొన్ని నామినేషన్లు రద్దవగా 14 నామినేషన్లు నిలిచాయి. నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమంలో సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థులు కిలివేటి పెంచలయ్య, గాడి తిలక్‌బాబు, కండ్రిగ ప్రసాద్, నెలవల జగదీష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కన్నంబాక హరికృష్ణ అనే అయిదుమంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చందనమూడి శివ, బహుజన సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి తొప్పాని రమణయ్య, తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి నెలవల విజయశ్రీ, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందాటి రజనీకాంత్, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి బిగువు శ్రీనివాసులు పోటీలో ఉన్నారు. వీరితో పాటుగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నిడిగుంట అరుణ, బురకాల లీలామోహన్, టీ సుబ్బరాఘవులు పోటీలో ఉన్నారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ కార్యక్రమం పూర్తయిందని ఎన్నికల అధికారి ఆర్ చంద్రముని తెలిపారు. ఇక ఎన్నికల ప్రక్రియ గురించి ఏర్పాట్లు చేసుకునే పనిలో ఉన్నామని ఆయన తెలిపారు.

వెంకటగిరి బరిలో పది మంది

వెంకటగిరి (సైదాపురం) : వెంకటగిరి నియోజకవర్గంలో ఎన్నికల బరిలో పది మంది నిలిచారు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా 31 నామినేషన్ దాఖలు చేశారు. పరిశీలనలో కొంతమంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అలాగే మరికొంతమంది ఉప సంహరించుకున్నారు. నామినేషన్ల ఉప సంహరణ గడువు ముగిసిన నేపథ్యంలో సోమవారం ఎన్నికల బరిలో పదిమంది ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్ర తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ కురుగొండ్ల రామకృష్ణ, బహుజన సమాజ్‌వాదీ పార్టీ పేరాల జయచంద్ర, కాంగ్రెస్ పంటా శ్రీనివాసులురెడ్డి, నీతినిజాయితీ ఎన్ నాగరాజు, జై భారత్ నేషనల్ పార్టీ ముప్పాళ్ల శ్రీరామరాజు, భారత చైతన్య యువజన పార్టీ సీహెచ్ శివకృష్ణ, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కరిస్టు షేక్ షఫీ, ఇండిపెండెంట్లుగా ఆర్ముగస్, సిహెచ్ వెంకటాచలపతి ఉన్నట్టు పేర్కొన్నారు.

గూడూరు అసెంబ్లీకి 14 మంది

గూడూరు రూరల్ : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమవారం ఉప సంహరణ చేపట్టారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఒక స్వతంత్ర అభ్యర్థి బరిలో నుంచి తప్పుకున్నారు. దీంతో చివరకు ఎన్నికల బరిలో 14 మంది నిలిచారు. ప్రధాన పార్టీలకు చెందిన వారు ఎనిమిది ఉండగా, మిగిలిన వారు స్వతంత్రులు. నామినేషన్‌ల ఉప సంహరణ పూర్తి కావడంతో సోమవారం జనరల్ అబ్జర్వర్ కే జ్యోతి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్‌లు, ఉప సంహరణ పత్రాలను పరిశీలించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల బరిలో ఉన్న వారికి గుర్తులు కేటాయించినట్టు పేర్కొన్నారు.



ఆర్వో కిరణ్‌కుమార్‌తో కలిసి నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్న అబ్జర్వర్

బాల్య వివాహాలు నేరం

రాపూరు: బాల్య వివాహాలు నేరమని, మండలంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని బాల్య వివాహాల నిరోధక కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాల్యవివాహాల వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే వెంటనే కమిటీ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సునందన, ఐసీపీవో సమత, సీజేడబ్ల్యూఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

గూడూరు రూరల్ : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గూడూరు అడిషనల్ జుడిషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి పి.లోకనాథం తెలిపారు. ఆయన సోమవారం గూడూరులోని కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మే 11వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను ఎన్నికల సందర్భంగా జూన్ 29వ తేదీకి మార్చినట్టు తెలిపారు. ఈ విషయాన్ని కక్షదారులు గమనించాలన్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు కోటేశ్వరరావు, న్యాయవాదులు ఉమాశంకర్, వెంకటసుబ్బయ్య, సంజీవయ్య, ఎంవీ క్రిష్ణయ్య, శ్రీనివాసులు, పోలీసలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి